ప్రజాపాలన
అమరావతి ఫ్లస్
బుధవారం, డిసెంబర్ 05-2018
పేజీలు:8
కృష్ణా, గుంటూరు , ప్రకాశం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,విశాఖ,విజయనగరం,శ్రీకాకుళం,నెల్లూరు,కర్నూలు,కడప,చిత్తూరు,అనంతపురం

# లగడపాటి సర్వే.. తెరాసకు గడ్డుకాలం



అమరావతి (ప్రజాపాలన):ఆంధ్రా ఆక్టోపస్ లగడపాటి రాజగోపాల్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలపై తన సర్వే ఫలితాలను మంగళవారం వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మరో ముగ్గురు గెలిచే స్వతంత్ర అభ్యర్థుల పేర్లు చెప్పారు. మరోవైపు ఓటింగ్ శాతం పెరిగితే కూటమికి అవకాశముంటుందని, తగ్గితే హంగ్ వచ్చే అవకాశమని చెప్పారు. నారాయణపేట నుంచి శివకుమార్ రెడ్డి, బోథ్ నుంచి అనిల్ జాదవ్ గెలుస్తారని ఇప్పటికే చెప్పానని, ఇప్పుడు మరో మూడు పేర్లు చెబుతున్నానని అన్నారు. ఇబ్రహీంపట్నం నుంచి మల్‌రెడ్డి రంగారెడ్డి, మక్తల్ నుంచి జలంధర్ రెడ్డి, బెల్లంపల్లి నుంచి జి వినోద్ గెలుస్తారని చెప్పారు. 2014లో నా సర్వే ఫలితాలు నిజమయ్యాయి 2014లో తాను చెప్పిన సర్వే ఫలితాలు నిజమయ్యాయని లగడపాటి రాజగోపాల్ చెప్పారు. తెలంగాణలో కేసీఆర్, ఏపీలో చంద్రబాబు వస్తారని అప్పుడు చెప్పానని అన్నారు. అలాగే పలు ఉప ఎన్నికల్లో కూడా తాను చెప్పిన సర్వే ఫలితాలు నిజమయ్యాయని చెప్పారు. ప్రస్తుతం తనకు ఏ పార్టీతో సంబంధం లేదని తెలిపారు. తాను చంద్రబాబును, కేసీఆర్‌లను కలిశానని, కానీ పార్టీలతో మాత్రం సంబంధం లేదన్నారు. దుమారం చెలరేగింది అందుకే ఆగాను తాను ఇటీవల తిరుపతికి వచ్చినప్పుడు మీడియా ప్రతినిధులు తన సర్వే గురించి అడిగారని లగడపాటి చెప్పారు. సర్వే గురించి మీడియా ప్రతినిధులు అడిగితేనే తాను ఇద్దరు స్వతంత్ర అభ్యర్థుల పేర్లు చెప్పానని అన్నారు. కానీ తాను స్వతంత్ర అభ్యర్థుల పేర్లు చెబితేనే పెద్ద దుమారం చెలరేగిందన్నారు. నేను ఇండిపెండెంట్ల పేర్లు చెబితేనే విమర్శలు రావడంతో ఆ తర్వాత చెప్పలేదన్నారు. వివాదం చెలరేగడంతో పేర్లు చెప్పడం ఆపేశానని అన్నారు. ఓడిపోయే వారిలో నా స్నేహితులు కొందరు ఓడిపోయే వారు కూడా ఉన్నారని, అందులో తన సన్నిహితులు కూడా ఉన్నారని చెప్పారు. కానీ ఓడిపోయే వారి గురించి తాను చెప్పడం లేదన్నారు. ఓడిపోయే వారి గురించి చెప్పవద్దని వారు తనకు విజ్ఞప్తి చేశారని అన్నారు. తాను చెప్పినప్పుడు ఎనిమిది మంది స్వతంత్రులు గెలుస్తారని తెలిపారు. మిగతా ఫలితాలను తాను 7వ తేదీన సాయంత్రం చెబుతానని అన్నారు. పోలింగ్ శాతం పెరిగితే కూటమి, తగ్గితే హంగ్ ఈసారి ఎన్నికలు పోటీపోటీగా జరుగుతాయని లగడపాటి చెప్పారు. వన్ సైడ్ జరిగే ఎన్నికలు కాదని చెప్పారు. ఈ విషయం అన్ని గ్రామాల్లోను తెలుసునని చెప్పారు. తెలంగాణలో ఈసారి పోలింగ్ పెరుగుతుందా తగ్గుతుందా అనేది ఆసక్తికరమని చెప్పారు. ఓటింగ్ పెరిగితే ఫలితం ఓ రకంగా, తగ్గితే మరో రకంగా ఉంటుందని చెప్పారు. పోలింగ్ సరళి కూడా ఫలితాలను మార్చివేస్తాయని చెప్పారు. ఈసారి పోలింగ్ శాతం పెరిగితే మహాకూటమికి అవకాశం ఉంటుందని, పోలింగ్ శాతం తగ్గితే మాత్రం హంగ్‌కు అవకాశం ఉంటుందని లగడపాటి చెప్పారు. యథాతథంగా ఉంటే ఎవరు వస్తారో చెప్పలేమని అన్నారు. బీజేపీకి సీట్లు పెరుగుతాయి బీజేపీకి గతంలో వచ్చిన సీట్ల కంటే అధికంగా వస్తాయని లగడపాటి చెప్పారు. బీజేపీకి ఎన్ని సీట్లు వస్తాయో ఏడో తేదీన సాయంత్రం చెబుతానని అన్నారు. బీజేపీ గతంలో కలిసి పోటీ చేసిందని, ఇప్పుడు సింగిల్‌గా పోటీ చేసినప్పటికీ పెరుగుతాయని చెప్పారు. హైదరాబాదులో మాత్రం బీజేపీకి సీట్లు పెరుగుతాయని చెప్పారు. బీజేపీకి జిల్లాల్లో సీట్లు వస్తాయని చెప్పారు.

## డీఎస్సీ అభ్యర్థులకు చుక్కలు!



అనంతపురం : నిరుద్యోగులతో చెలగాటమాడటం ప్రభుత్వ శాఖలకు కొత్తేమీ కాదు. పరీక్షల పేరిట వందలకు వందలు వసూలు చేస్తూ నిరుద్యోగులను ముప్పుతిప్పలు పెట్టిన సందర్భాలు అనేకం. తాజాగా డీఎస్సీ కేంద్రాల ఆప్షన్ల ప్రక్రియ కూడా ఉద్యోగార్థులకు చుక్కలు చూపించింది. వెబ్‌సైట్ మొరాయించడంతో దిక్కుతోచని స్థితిలో పడ్డారు. అధికారుల నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డీఎస్సీ కేంద్రాలు ఎంపిక చేసుకోవడానికి సోమవారం నుంచి అభ్యర్థులకు అవకాశం కల్పించారు అధికారులు. దీంతో ఇంటర్నెంట్ సెంటర్ల దగ్గర పడిగాపులు కాశారు. అయితే సదరు వెబ్‌సైట్ ఎంతకూ ఓపెన్ కాకపోవడంతో ఆప్షన్స్ ఎంచుకునే ఛాన్స్ లేకుండా పోయింది. మారని అధికారుల తీరు డీఎస్సీ కేంద్రాల ఆప్షన్లు పెట్టుకోవడానికి సోమవారం ఉదయం నుంచి అనుమతి ఇస్తూ షెడ్యూల్ విడుదల చేశారు అధికారులు. దీంతో ఇంటర్నెట్ సెంటర్లకు క్యూ కట్టారు అభ్యర్థులు. అయితే వెబ్‌సైట్ మొరాయించడంతో ఆప్షన్లు పెట్టుకోవడం కుదరలేదు. పొద్దున్నుంచి సాయంత్రం వరకు వేచి చూసినా సర్వర్ పనిచేయలేదు. అసలు వెబ్‌సైట్ పనిచేస్తుందా లేదా సర్వర్ ప్రాబ్లమ్స్ ఉన్నాయా? ఇలాంటి అంశాలకు సంబంధించి అధికారులు ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో సైట్ ఏ క్షణాన్నైనా ఓపెన్ కావొచ్చనే నమ్మకంతో చాలామంది నెట్ సెంటర్ల దగ్గరే ఉండిపోయారు. చివరకు రాత్రి వరకు వెయిట్ చేసినా ఎలాంటి ఉపయోగం లేకుండా పోయింది. దీంతో మహిళలు, గర్భిణీలు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. గతంలో కూడా ఇలాగే జరిగిన సందర్భాలున్నాయి. ఎస్జీటీలే అధికం అనంతపురం జిల్లా నుంచి డీఎస్సీకి 52,142 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో ఎస్జీటీలే అత్యధికంగా 39,701 మంది అప్లై చేశారు. అయితే డీఎస్సీ కేంద్రాల ఆప్షన్ల ప్రక్రియ అభ్యర్థులకు అసలు పరీక్షకు మించి భారంలా మారింది. ఈనెల 3 నుంచి 9వరకు సెంటర్లు ఎంపిక చేసుకునేలా షెడ్యూల్ రిలీజ్ చేసిన అధికారులు వెబ్‌సైట్ పనిచేస్తుందా లేదా అనే విషయం పట్టించుకోలేదు. దీంతో అభ్యర్థులు మొదటిరోజంతా ఇంటర్నెట్ సెంటర్ల దగ్గర నిరీక్షించే పరిస్థితి తలెత్తింది. ఆప్షన్లు త్వరగా పెట్టాలి.. ఇదే కారణం ఎస్జీటీలకు ఎక్కువమంది అప్లై చేసుకోవడంతో కేంద్రాల ఆప్షన్ల ప్రక్రియ భారంలా మారింది. అయితే ఎవరైతే ముందుగా ఆప్షన్లు పెట్టుకుంటారో వారికే జిల్లాలో కేంద్రాలు కేటాయించడానికి మొదటి ప్రాధాన్యత లభిస్తుంది. ఆలస్యమైతే ఇతర జిల్లాల్లో కేంద్రాలు ఏర్పాటు చేస్తారనే భయంతో సోమవారం నాడు ఉదయం నుంచే ఇంటర్నెట్ సెంట్లరకు క్యూ కట్టారు. అయితే రోజంతా వేచిచూసినా లాభం లేకుండా పోయింది. రెండు హెల్ప్ లైన్లు ఏర్పాటు చేసినా అవి కూడా పనిచేయలేదు. ఆ నెంబర్లకు ఫోన్ చేస్తే స్విచ్ఛాఫ్ వచ్చాయి. దీంతో అభ్యర్థులకు ఏంచేయలో తోచని పరిస్థితి.

## సైకిల్ ఎక్కనున్న విష్ణు ?



**అమరావతి (ప్రజాపాలన):** బిజెపి శాసనసభా పక్ష నేత విష్ణు కుమార్ రాజు అడుగులు ఎటువైపు ? ఎ %ాఅవఅఅఎఖు% బిజెపి శాసనసభా పక్ష నేత విష్ణు కుమార్ రాజు పార్టీ మారటానికి సిద్ధమయ్యారు. ఆయన బిజెపి ని వీడటం ఖాయమనే ప్రచారం జరుగుతున్నా..వైసిపి లోకి వెళ్తారా లేక టిడిపిలోకి వెళ్తారా అనే దాని పై స్పష్టత రాలేదు. అయితే, విష్ణు కుమార్ రాజు టిడిపి లో చేరాలని డిసైడ్ అయినట్లు విశ్వసనీయ సమాచారం. విశాఖ టిడిపిలోకి విష్ణు చేరికతో ..అక్కడ ఇప్పటి వరకు టిడిపి టిక్కెట్ పై ఆశలు పెట్టుకున్న సబ్బం హరికి చెక్ పెట్టే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఇక, ఈ సమీకరణాల లో టిడిపి సీనియర్ నేత బండారు కు టిక్కెట్ పై అనుమానాలు మొదలయ్యాయి... బిజెపి ఏపి శాసనసభా పక్ష నేత విష్ణు కుమార్ రాజు బిజెపిని వీడి టిడిపిలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. 2014 ఎన్నికల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి బిజెపి నుండి పోటీ చేసిన విష్ణు కుమార్ రాజు గెలుపొందారు. అప్పటి నుం డి శాసనసభలో బిజెపి పక్ష నేతగా వ్యవహరిస్తున్నారు. వైసిపి పైనా..టిడిపి పైనా విమర్శలు చేస్తూనే...వారితో సన్నిహిత సంబంధాలను నడుపుతూ వచ్చారు. విశాఖ ఉత్తరం నుండి విష్ణు టిక్కెట్ ఇచ్చేందుకు పార్టీ అధినేత చంద్రబాబు సాను కూల సంకేతాలు ఇచ్చినట్లుగా విశ్వసనీయ సమాచారం. జిల్లా కు చెందిన మంత్రి గంటా పై పరోక్షంగా విష్ణు కుమార్ రాజు విమర్శలు చేసేవారు. విశాఖ భూ కుంభకోణం సందర్భంలోనూ పరోక్షంగా గంటా పై ఆరోపణలు చేసారు. టిడిపి కనుసన్న ల్లోనే విష్ణు కుమార్ రాజు పని చేసేవారని నగర బిజెపి లో టాక్. ఇక, ఇప్పుడు ఏపిలో బిజెపికి రాజకీయంగా భారీ నష్టం తప్పని పరిస్థితుల్లో టిడిపిలో చేరేందుకు అదే మంత్రి గంటా సహకరించారు. గంటా జిల్లాలో తన రాజకీయ వ్యూహాలకు అనుగుణంగా విష్ణు కుమార్ రాజును టిడిపిలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేసారు. ముఖ్యమంత్రి వద్ద లాబీయింగ్ లో సక్సెస్ అయి..తాను కోరుకున్న విధంగా విష్ణుకుమార్ రాజు ను టిడిపిలో తీసుకొస్తున్నారు. సబ్బం హరికి చెక్ పెట్టేందుకే..! మాజీ ఎంపి సబ్బం హరి టిడిపి నుండి విశాఖ ఉత్తర నియోజకవర్గం నుండి పోటీ చేయాలని భావిస్తున్నారు. 2014 ఎన్నికల సమయంలో వైసిపి నుండి బయటకు వచ్చి..పరోక్షంగా బిజెపి - టిడిపి గెలుపుకు సహకరించారు. అప్పటి జనుండి ఆయన టిడిపి కే అనుకూలంగా వ్యవహరిస్తున్నారు. విశాఖ నగర రాజకీయాల్లో సబ్బం హరి రాకను వ్యతిరేకిస్తున్న గంటా వ్యూహాత్మకంగా పావులు కదిపి బిజెపి ఎమ్మెల్యే విష్ణుకు లైన్ క్లియర్ చేయించారు. సబ్బం హరి కి పార్టీలో ఎమ్మెల్యే సీటు తప్పదనుకుంటే మాడుగుల లేదా చోడవరం నుండి అవకాశం కల్పించాలనే వాదన తెర పైకి తీసుకొస్తున్నారు. సబ్బం హరికి ముఖ్యమంత్రి వద్ద సఖ్యత ఉన్నా..స్థానికంగా ఉన్న ఇద్దరు మంత్రులు గంటా, అయ్యన్న తో సంబంధాలు అంతంత మాత్రమే. ఇద్దరూ సబ్బం హరి ని వ్యతిరేకిస్తున్నారు. ఈ సమీకరణాల్లో భాగంగా పార్టీ సీనియర్ నేత బండారు సత్యనారాయణ మూర్తికి ఈ సారి టిక్కెట్ దక్కే అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి.

## వేములకొండ సాంబయ్య బ్రదర్స్ ఆధ్వర్యంలో

# దేవుడి సన్నిధిలో కార్తీక వన సమారాధన





జి.కొండూరు:(ప్రజాపాలన):ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో దేవుని సన్నిధిలో కార్తీక వన సమారాధన సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సంవత్సరం కూడా మండల కేంద్రమైన జి.కొండూరులో శ్రీ చెన్న కేశవస్వామి అలాగే రామాలయం దేవతామూర్తుల సన్నిధిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీ.టీ.సీ మెంబర్ వేముల సాంబయ్య%డ%బ్రదర్స్ ఆధ్వర్యంలో 7 వేల మందికి అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత జగ్గయ్యపేట మాజీ శాసనసభ్యులు సామినేని ఉదయభాను,మాజీ మంత్రివర్యులు దివంగత చనమోలు వెంకట్రావ్ తనయుడు చనమోలు అనిల్ కుమార్ (బాబ్జి)తదితరులు రాగా,ఈ కార్యక్రమం సందర్భంగా వేములకొండ సాంబయ్య కుమారుడు మండల ఎంపీపీ వేములకొండ తిరుపతిరావు సతీ సమేతంగా చెన్నకేశవస్వామివారి ఆలయంలో వేదపండితుల మంత్రోచ్ఛారణల,నడుమ కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులు సామినేని ఉదయభాను,చనుమోలు అనిల్ కుమార్,పులిపాక థామస్,కేడీసీసీ జిల్లా ఉపాధ్యక్షులు వేములకొండ రాంబాబు, ఎంపీటీసీ మెంబర్ పుప్పాల సుబ్బారావు,మండల జడ్పీటిసి కాజా బ్రహ్మయ్య,పలు గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు,తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం ఎంపీపీ తిరుపతిరావు,సామినేని ఉదయభాను,చనమోలు అనిల్ కుమార్ ల చేతుల మీదగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉదయభాను,అనిల్ కుమార్ మాట్లాడుతూప్రతి సంవత్సరం కార్తీక మాసంలో వేములకొండ సాంబయ్య%డ% బ్రదర్స్ ఆధ్వర్యంలో కులాలకు, మతాలకు,అతీతంగా గ్రామంలో అందరూ సమిష్టిగా దేవుని సన్నిధిలో సమ బంతిలో వనసమారాధన చేస్తూ వుండటం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా వేములకొండ సాంబయ్య మాట్లాడుతూభగవంతుని కృప వలన, మండల ప్రజల దీవెన వలన,దేవుని సన్నిధిలో అన్నదానం చేస్తూండటం తనకు ఎంతో తృప్తిగా వుందన్నారు. అన్నదాన కార్యక్రమంను వేములకొండ రాంబాబు, వేములకొండ నవీన్,బత్తిన శ్రీనివాసరావు,పలువురు గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.

## దుర్వాసన భరించలేకపోతున్నాం..

## డ్రైనేజ్ పూడిక తీయించండి మహాప్రభో



జి.కొండూరు:(ప్రజాపాలన):మండల కేంద్రమైన జి.కొండూరులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రహదారిలో వున్న డ్రైనేజీల్లో చెత్త చెదారం,పడి నీరు పారుదల కాకుండా గత కొన్ని నెలలుగా నీరు నిల్వ వుంటుందని డ్రైనేజ్ నిల్వ వున్న నీటితో దుర్వాసన వెదజల్లుతూ,నివాసాలు వుండటానికి పలు ఇబ్బందులు పడ వలిసిన పరిస్థితి ఏర్పడిందని ప్రభుత్వ ఆసుపత్రి రహదారులలో నివాసం వుంటున్న నివాసితులు సుబ్బారావు,నాగేశ్వరరావు , ప్రసాద్, తదితరులు మంగళవారం పత్రికాముఖంగా తెలియజేస్తూ ఆవేదన చెందారు. ఈ సందర్భంగా ఈ రహదారిలో ప్రతిరోజు పదుల సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రికి పలువురు వస్తుంటారని,ఈ రహదారిలో వున్న డ్రైనేజీ లో గత కొన్ని నెలలుగా నీరు పారుదల కాకుండా,డ్రైనేజీలో నీరు నిల్వ వుంటూ చెత్తాచెదారం పడి దుమ్ము,ధూళితో డ్రైనేజీ కాలవల కుళ్ళు పోయి దుర్వాసన వెదజల్లుతుందని ,అలాగే దోమలు నిల్వ వుంటూ పలు క్రిమి కీటకాలు చేరి ఉంది నివాసితులకు పలు అంటూ రోగాలు వ్యాప్తి చెందే అవకాశం వుందని నివాసుతులు ఆవేదన చెందారు.గ్రామ పంచాయతీ వ్యవస్థ పరిపాలన ఉన్నప్పుడు ఇలాంటి పరిస్థితులు గతంలో ఏర్పడలేదని, ప్రస్తుతం గ్రామ పంచాయతీ సర్పంచ్ లు రద్దు కావడంతో ప్రత్యేక అధికారులు పాలన రావడంతో గ్రామంలో పురవీధులు,డ్రైనేజీ కాలవలు శుభ్రపరచకపోవడం వలన పలు ఇబ్బందులు పడవలసి వస్తుందని, ఇప్పటికైనా గ్రామ పరిపాలన అధికారులు స్పందించి డ్రైనేజీ లో నీరు నిల్వకుండా పారుదల అయ్యేవిధంగా తగు చర్యలు తీసుకొని డ్రైనేజీ పూడిక తీయించాలని ప్రభుత్వ అధికారులను నివాసితులు కోరుతున్నారు.

## మాజీ ఎంపిటిసి కుటుంబాన్ని పరామర్శించిన మర్రి రాజశేఖర్, రజని



చిలకలూరిపేట: (ప్రజా పాలన)నాదెండ్ల మండలం గణపవరం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటీసి మరియదాసు తల్లి రమాదేవి మృతికి నివాళులు అర్పించి తన ప్రగాఢ సానుభూతిని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రి రాజశేఖర్, వైసీపీ సమన్వయకర్త విడుదల రజని తెలియజేశారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు వలేటి హిమవంతరావు,కెల్లంపల్లి సుందరరావు,మల్లాది శివనారాయణ,కట్టా సీతమ్మ, కాట్రు రమేష్,సుధాకర్,పలువురు నాయకులు.

## విద్యార్థులకు క్రికెట్ బ్యాట్స్ బహుకరించిన విడదల రజిని



చిలకలూరిపేట:(ప్రజాపాలన) నాదెండ్ల మండలం గణపవరం సీఆర్ కళాశాలలో ఈ నెల 5వ తేదీన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల క్రికెట్ టోర్నమెంట్ జరుగుతుంది. టోర్నమెంట్ లో ఆడనున్న గణపవరం సి.ఆర్.కళాశాల విద్యార్థులకు మంగళవారం చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త శ్రీమతి విడదల రజని క్రికెట్ బ్యాట్స్ బహుకరించి క్రీడల్తో పాటు చదువుల్లో కూడా మంచి ప్రతిభ చూపాలని కోరారు. అలాగే కళాశాలకు మంచి పేరు తీసుకు రావాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా సెకండరీ స్కూల్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 82 వ గ్రిగ్ మెమోరియల్ ఆటల పోటీలు ప్రారంభం



జగ్గయ్యపేట-04డిశంబర్18(ప్రజాపాలన):జగ్గయ్యపేట పట్టణంలో జి.వి.జె జిల్లా పరిషత్ (బాలుర ఉన్నత పాఠశాల) లో జిల్లా సెకండరీ స్కూల్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 82 వ గ్రిగ్ మెమోరియల్ నందిగామ డివిజన్ మరియు సబ్ జోన్ బాలుర ఆటల పోటీలను స్థానిక శాసనసభ్యులు శ్రీరాం.రాజగోపాల్ (తాతయ్య) జాతీయ జెండాను ఎగురవేసి ప్రారంభించారు.విద్యార్థులను ఉద్దేశించి యం.యల్.ఏ శ్రీరాం.రాజగోపాల్ ఆటలాడటం వల్లన శారీరక వ్యాయామం వల్ల ఆరోగ్య వంతంగా ఉల్లాసంగా ఉంటుందని ప్రసంగించారు. విద్యార్థులతో కలిసి ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా.నరసింహారావు,కటికల. అనీల్,ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బొల్లా.వెంకటేశ్వరరావు మరియు బాయ్స్ స్కూల్ యాజమాన్యం పాల్గొన్నారు.

## బాపట్ల డివిజనల్ బాలికల ఆటల పోటీలు



విట్లవానిపాలెం(ప్రజాపాలన): మండలంలోని ఖాజీపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు నిర్వహించుచున్న రెండవ రోజు వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ వాలీబాల్,కబడ్డీ, కోకో,టెన్నిస్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు మా ఆశీస్సులు ఎప్పుడు ఉంటాయన్నారు. జాతీయ స్థాయిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు . చదువుతోపాటు ఆటలు మనిషికి ఎంతో ఉపయోగకరమనీ ప్రతి ఒక్కరూ ఆటలపై శ్రద్ధ చూపాలని ఉన్నత స్థాయిలో కి ఎదగాలని అన్నారు .ఈ కార్యక్రమంలో డాక్టర్ .యమ్ నరసరాజు, ఈ సభలో ఖాజీపాలెం గ్రామానికి చెందిన డాక్టర్లు డాక్టర్ .పి.అంజిరాజు,డాక్టర్. పి.రామబద్రరాజు,డాక్టర్. జి.సుబ్బారాజు, డాక్టర్. కె.శ్రీనివాస్, డాక్టర్.బి. అవంతి, డాక్టర్. అంజిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మంచి రుచిగల భోజనం అందించాలి



కొల్లిపర,డిసెంబర్ 4, ప్రజాపాలన : మధ్యాహ్న భోజనపథకం ద్వారా విద్యార్థులకు మంచి రుచిగల భోజనం అందించాలని ఎంఇఒ ఆరిమండ బసవకుటుంబరెడ్డి అన్నారు. మండల పరిధిలోని దావులూరిపాలెం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా బసవకుటుంబరెడ్డి మాట్లాడుతూ మధ్యాహ్న భోజన ఏజెన్సీదారులు ప్రతిరోజూ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాల్సి ఉంటుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూడా ఎప్పటికప్పుడు మధ్యాహ్న భోజనం తీరును పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని కోరారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంగళి బజార్‌లో తెదేపా వార్డు దర్శిని వార్డు వికాసం కార్యక్రమం



జగ్గయ్యపేట-04డిశంబర్18 (ప్రజాపాలన): జగ్గయ్యపేట పట్టణం 20 వ వార్డు మంగలి బజార్ లో తెదేపా వార్డు దర్శిని వార్డు వికాసం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు శ్రీరాం.రాజగోపాల్(తాతయ్య) పాల్గొన్నారు. వార్డులో ప్రజల సమస్యల స్థానిక శాసనసభ్యులు శ్రీరాం.రాజగోపాల్(తాతయ్య) అడిగి తెలుసుకుని వాటిని పరిష్కరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు మేక.వెంకటేశ్వర్లు,ఇజాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలి



కొల్లిపర,డిసెంబర్ 4, ప్రజాపాలన : వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి వైఎస్ జగన్మోహనరెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని, అప్పుడే పేదల కష్టాలు తీరుతాయని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. మండల పరిధిలోని దావులూరు నాగరాజుపాలెంలో జరిగిన బహిరంగసభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో జగన్మోహనరెడ్డిని గెలిపిస్తే అందరి సమస్యలు తీరుతాయన్నారు. నవరత్నాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలన్నారు. అనంతరం వైసిపి తీర్థం పుచ్చుకున్న అద్దంకి వేణుగోపాలరావు, అద్దంకి సీతామహాలక్ష్మిలతో పాటు పలువురుకు శివకుమార్ పార్టీ జెండా కప్పారు. కార్యక్రమంలో ఎం.వి. శివరామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ ఆరిగ చంద్రశేఖరరెడ్డి, గుదిబండి కృష్ణ కిషోర్‌రెడ్డి, కొల్లి సాంబిరెడ్డి, బొంతు రామకృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి, మర్రెడ్డి బ్రహ్మారెడ్డి, ఈమని హరికోటిరెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, భీమవరపు శివకోటిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి పిల్లి గంగాధర్‌రావు, చిలుమూరి జాన్సీ, మంద్రు రాజు, మంద్రు స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం కోసమే నవరత్నాలు: సామినేని ఉదయభాను

## పట్టణంలోని 24వ వార్డులో రావాలి జగన్ - కావాలి జగన్

జగ్గయ్యపేట-04డిశంబర్18(ప్రజాపాలన):ప్రజా సంక్షేమం కోసమే నవరత్నాల పథకాలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రవేశపెట్టారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విజయవాడ పార్లమెంటరీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను అన్నారు. మంగళవారం జగ్గయ్యపేట పట్టణ పురపాలక సంఘ పరిధిలోని 24వ వార్డు సత్యనారాయణపురం లో "రావాలి జగన్ - కావాలి జగన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్ళి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలను వివరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వైఎస్ఆర్ సీపీ అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామన్నారు. తాము అధికారంలోకి వస్తే కులమతాలకు అతీతంగా, అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా నవరత్నాల పథకాలను అమలు చేస్తామన్నారు. అదేవిధంగా సత్యనారాయణపురంలో గల తినుబండారాల తయారీ పరిశ్రమలోని మహిళా కార్మికులతో అయన మాట్లాడారు. వైఎస్ఆర్ సిపి అధినేత వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన నవరత్నాల ద్వారా ప్రతిఒక్కరికి మేలు జరుగుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ప్రతిఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ (చిన్నా), వైఎస్ఆర్ సిపి జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు తన్నీరు నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు చౌడవరపు జగదీష్, తుమ్మల ప్రభాకర్, వార్డు కౌన్సిలర్ శేషం సుధారాణి, మున్సిపల్ కౌన్సిలర్లు మహమ్మద్ జాన్ బాషా, మారిశెట్టి కోటేశ్వరరావు, నాయకులు శేషం ప్రసాద్, సోమవరపు సాంబశివరావు, మురళి, రామకృష్ణ, నూకల మల్లికార్జున రావు (రంగా), హరిబాబు, ఓర్సు దుర్గాప్రసాద్, షేక్ అబ్బాస్, యర్రంశెట్టి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# తెదేపావారు నీచ సంస్కృతి విడనాడాలి



కంచికచర్ల4డిసెంబర్.ప్రజాపాలన:తెలుగుదేశం పార్టీ నాయకులు అవలంబిస్తున్న విధా నాన్ని పూర్తిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు వేమా.సురేష్ ఖండించారు.కంచి కచర్ల పట్టణం నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు అయినటువంటి కొటారు వెంకట్రావు , ధర్మయ్య, బడేటి అని ల్ పోలిశెట్టి అనిల్ కుమార్ లు శాసనస భ సభ్యురాలు తంగిరాల సౌమ్య రాగానే అభి మానంతో పలకరింపు ధోరణితో వెళితే తె లుగుదేశం పార్టీలో చేరాలని భయపెట్టి కం డువాలు కప్పుతున్నారని ఇలాంటి నీచ సంస్కృతిని విడనాడాలని వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ నాయకులు వ్యామ సురేష్ అన్నా రు ఎప్పటికైనా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోనే ఉంటారు వారిని బెదిరించి భయపెట్టే పను లు మానుకోకపోతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులనుండి ప్రతిఘటన తీవ్రంగా ఉం టుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాలవవెంకటేశ్వరరావు, పులగూర వెంకటే శ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి నుండి తెదేపాలోకి చేరికలు



కంచికచర్ల డిసెంబర్ 4 ప్రజాపాలన పట్టణా నికి చెందిన 30 కుటుంబాలకు చెందిన వం ద మంది వ్యక్తులు స్థానిక కుర్ర వీరభద్రరావు టిడిపి కార్యాలయం నందు నందిగామ శాస నసభ్యురాలు తంగిరాల సౌమ్య సమక్షంలో మంగళవారం తెలుగుదేశం పార్టీలోకి చేరి నారు.ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య వారికీ పా ర్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కోగం టి బాబు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు నన్నప నేని నరసింహారావు మార్కెట్ యార్డ్ చైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు శేషం ఆమోస్ గుత్తా రత్నం అ న్నదాత రామకృష్ణ డాక్టర్ పులగుర ప్రభాక ర్ రావు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొ న్నారు.

# ఏపీ విద్యుత్ గిరిజన సంఘం "పేట" అధ్యక్షులుగా ఎ. శివా నాయక్



చిలకలూరిపేట (ప్రజా పాలన) పట్టణంలోని పండరీపురంలో ఇన్ డోర్ సబ్ స్టేషన్ కార్యాలయంలో మంగళవారం ఏ.పీ గిరిజన విద్యుత్ ఉద్యోగుల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గుంటూరు సర్కిల్ రీజనల్ కార్యదర్శి బి. బాలు నాయక్ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఆయన అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో టౌన్ టు లో పనిచేస్తున్న గిరిజన విద్యుత్ ఉద్యోగులకు నూతన అధ్యక్ష కార్యదర్శులు గా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా ఎ. శివా నాయక్, కార్యదర్శిగా వెంకటేష్ నాయక్, ఉపాధ్యక్షులుగా బి. రవీంద్ర నాయక్, వర్కింగ్ అధ్యక్షులు గా కె. కొండా నాయక్ తో పాటు మరి కొంతమందిని సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమం అనంతరం సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులు మాట్లాడుతూ విద్యుత్ కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తామన్నారు.మాపై నమ్మకంతో పదవులు ఇచ్చిన నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. పలువురు విద్యుత్ ఉద్యోగులు వీరి నియామకం పట్ల హర్ష వ్యక్తం ప్రకటించారు.

# చంద్రన్న బీమా నగదు పంపిణీ



ప్రజాపాలన న్యూస్ కురిచేడు 04.12.2018: కురిచేడు మండలంలోని యస్.సి. కాలనీకి చెందిన కంభంపాటి గాలెయ్య (41) సహజమరణం చెందగా ఆయన చంద్రన్న భీమా లబ్దిదారుడు కావడంతో మట్టి ఖర్చులకు గాను రూ. 5000/-లను ఎ.యం.సి. మాజీ వైస్ చైర్మన్ మొఘల్ మస్తాన్ వలి చేతుల మీదుగా నామినీ అయిన అతని భార్య కంభంపాటి మరియమ్మకు అందచేశారు. మిగితా నగదును నామీనీ ఖాతాలోకి జమ చేస్తామని భీమా మిత్ర హెప్సిబా తెలిపారు. ఈ కార్యక్రమంలో కురిచేడు టిడిపి టౌన్ ప్రెసిడెంట్ గంధం గురునాధం, కోలా సంతోష్, దోరేపల్లి రామయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గోడపత్రికలను ఆవిష్కరించిన మంత్రి పత్తిపాటి



"పేట" నియోజకవర్గంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి నిర్వహించాలి.

చిలకలూరిపేట,: (ప్రజా పాలన) డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గోడపత్రికలను రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి పత్తిపాటి పుల్లారావు తన నివాస గృహంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పత్తిపాటి మాట్లాడుతూ ఈ నెల 6వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని చిలకలూరిపేట నియోజక వర్గంలో ఘనంగా నిర్వహించాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నందిగామలో హత్యాయత్నం

నందిగామ4డిసెంబర్.ప్రజాపాలన:రైతుబజార్ లోఘుంటా.నవీన్ అనే అతనిపై గుర్తు తెలియని వ్యక్తి వెంబడించాడు. పాతకక్షల నేపథ్యంలో ఈ గొడవకి కారణం కావచ్చని భావిస్తున్నారు. వెంబడించిన వ్యక్తి గాడిపర్తి. శ్రీనుగానవీన్ఆరోపిస్తున్నాడు.పోలీస్ స్టేషన్ లో కేసునమోదు చేశారు.

# కనీసం మౌలిక వసతులు నోచుకోలేని దళితవాడ




ప్రజాపాలన :డిసెంబర్ 4 చల్లపల్లి మండలం మంగళాపురం గూడెం గ్రామస్తులు తమ బాధలు పట్టించుకోండి మహా ప్రభో అని మంగళాపురం లోని గూడెం రోడ్లు దుస్థితి చూడతరమా అని మెయిన్ రోడ్డు పక్కన పెద్ద ఫ్లెక్సీ పెట్టి నిరసన తెలియజేసినారు సభ్య సమాజం తలదించుకునే విధముగా ప్రజాప్రతినిధులు కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదు అధికారులు మా దళితవాడ ల వైపు కనీసం కన్నెత్తి చూడటం లేదు 20 సంవత్సరాల నుండి రోడ్లు లేక డ్రైనేజీలు లేక సరైనటువంటి నీటి కుళాయిలు లేక ఇబ్బందులు పడుతున్నారు ప్రభుత్వం వారు దళితవాడల్లో %ాజ, ాు% సబ్ ప్లాన్ కింద సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు మరియు కరెంట్ లైట్లు నీటి కుళాయిలు వేయించాలి దళితవాడల్లో మౌలిక సదుపాయాలు కల్పించవలిసిందిగా జనసేన పార్టీ మాస్టర్ ట్రైనర్ న్యాయవాది రాయపూడి వేణుగోపాల రావు డిమాండ్ చేశారు దళితవాడ లోని స్థానికులు కైతేపల్లి మణిమ్మ మట్టా జ్యోతి మట్టా మరియమ్మ కైతేపల్లి దివ్య కట్టారి కొటేశ్వరి కట్టారి విజయకుమారి తంటూ అంజలి గుర్విందపల్లి రాంబాబు తదితరులు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు

# దళితుల భూములు వారికే చెందాలి




చిలకలూరిపేట: (ప్రజా పాలన) నాదెండ్ల మండలం చిరుమామిళ్ల గ్రామానికి చెందిన కట్టా శారమ్మ కుసర్వే నెంబర్ 216/బి1లో 60 సెంట్ల భూమిని గత ప్రభుత్వాలు ఇచ్చారు. ఈ భూమిని సాగు చేసుకుంటున్న క్రమంలో అదే గ్రామానికి చెందిన జగన్నాథరెడ్డి ఆక్రమించుకున్నారు. ఈ విషయంపై సోమవారం ఎస్సీ ఎస్టీ,బి.సి, మైనారిటీ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సామాజికవేత్త , ప్రముఖ న్యాయవాది,వైకె, బిజెపి పార్టీ దళిత మోర్చా నాయకులు కొండ వీరయ్య, దళిత చైతన్య స్రవంతి అధ్యక్షులు, బహుజన పార్టీ కార్యదర్శి నల్లపు కోటేశ్వరరావు ఏపీ గిరిజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు.బి. శ్రీను నాయక్, జనసేన పార్టీ నాయకులు, పెంట్యాల బాలాజీ, రమేష్ తో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ దళితుల భూములు దళితులకే చెందాలని డిమాండ్ చేశారు. ఎస్సీ భూములను కబ్జా చేస్తున్న జగన్నాథరెడ్డి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమానికి ముందుగా నాదెండ్ల గ్రామం లో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి మహా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం అనంతరం తాసిల్దార్ మేదూరి శిరీష కు నాయకులంతా కలిసి వినతి పత్రం అందించారు. ఆమె మాట్లాడుతూ వారి భూమి వారికి చెందే విధంగా చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

## ఆడపడుచులకు అండగా ఉండేదుకే డ్వాక్రా సంఘాల ఏర్పాటు:

### గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు యరపతినేని



దాచేపల్లి. (ప్రజాపాలన) : మహిళలు ఆర్ధికంగా అభివ ృద్ధి చందాల అన్నదే ప్రభుత్వ లక్ష్యం. మహిళలకు అండగా ఉంటాను అంటూ మహిళలు ఆర్ధికంగాఅభివ ృద్ధి లక్ష్యంగా గురజాల నియోజకవర్గ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు సోమవారం అన్నారు దాచేపల్లి మండలం లో బ్రహ్మనాయుడు ఓపెన్ ఆడిటోరియంలో సోమవారం జరిగిన పసుపు కుంకుమ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గురజాల నియోజక వర్గ శాసన సభ్యులు యరపతినేని శ్రీనివాసరావు దంపతులు హాజరయ్యారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస రావు మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత 16 వేల కోట్ల రూపాయలు లోటు బడ్జెట్ ఇచ్చారని దానిని సమర్థవంతంగా ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివ ృద్ధి పదంలో నడిపించారని గతంలో 1995వ సంవత్సరంలో నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళలకు ప్రాధాన్యత ఇస్తూ సంఘాలను ప్రవేశపెట్టారని సంఘాల ద్వారా మహిళలు ఉపాధి పొందుతున్నారని మహిళలకు ప్రాధాన్యం ఇచ్చేది ఒక తెలుగుదేశం పార్టీ అని ఆయన పేర్కొన్నారు మహిళలను తోబుట్టువులా గా భావించి వారిని గౌరవించేందుకు ప్రతి డ్వాక్రా సంఘానికి ఏదో చేయాలనే తలంపుతో ప్రతి గ్రూపులోని సభ్యురాలు పసుపు కుంకుమ కింద డ్వాక్రా గ్రూప్ లోని సభ్యురాలు కి పసుపు కుంకుమ కింద ఒక్కొక్కరికి 10 వేల రూపాయలు తమ ఖాతాలో జమ చేశారని తమ ఆడపడుచులకు నియోజకవర్గంలోని ప్రతి మహిళకు ఏదో చేయాలనే ద ృఢ సంకల్పంతో నా వంతు బాధ్యతగా ఆడపడుచులను గౌరవించేందుకు పసుపు కుంకుమ ఇవ్వటం జరుగుతుందని తాను రాజకీయాల్లో ఉన్నంత వరకు ఈ కార్యక్రమాలు యదావిధిగా చేస్తానని హామీ ఇచ్చారు ప్రతిపక్షాలు ఎన్నో వ్యతిరేక వ్యాఖ్యలు చేస్తున్నారని ఎవరు ఏ రకంగా అడ్డుపడిన గురజాల నియోజకవర్గ అభివ ృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతానని ఆయన పేర్కొన్నారు డ్వాక్రా సంఘాలను , మహిళలకు ప్రాధాన్యత ఇచ్చే తెలుగుదేశం పార్టీని రానున్న రోజుల్లో గుర్తుపెట్టుకొని నారా చంద్రబాబునాయుడు మహిళలందరూ గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని ఆయన అన్నారు మహిళలు ఆర్థికంగా సామాజికంగా ఎదగడానికి అనేక ఉపాధి పరిశ్రమల ఉన్నాయని ప్రతి ఒక్కరు వాటిని ఉపయోగించుకొని అభివ ృద్ధి పదంలో నడవాలని పురుషులతో సమానంగా మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలని నియోజకవర్గంలో ఏ ఆడపడుచుకి ఆపద వచ్చినా ఆపద వచ్చినా ముందుకు వస్తానని హామీ ఇచ్చారు గతంలో క ృష్ణా పుష్కరాలు ఘనంగా నిర్వహించాలని పుష్కరాలకు సుమారు 18 లక్షల మంది హాజరయ్యారని వారికి 12 రోజుల పాటు భోజన సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందని ఇతర రాష్ట్రాల నుంచి కూడా అధిక సంఖ్యలో పుష్కరాలు సందర్శించడానికి వచ్చారని వారిలో మహిళలు అధికంగా పాల్గొన్నారని అన్నారు నియోజకవర్గ ప్రజలు నా కుటుంబాల్లో సభ్యులతో సమానం అని పేర్కొన్నారు అనంతరం కార్యక్రమానికి హాజరైన 15వేల మంది మహిళలకు ఎరపతినేని శ్రీనివాసరావు నాగమణి దంపతులు పసుపు కుంకుమ చీరలు అందజేసి గౌరవించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరావు, పిడుగురాళ్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ మునగా నిమ్మయ్య,గురజాల ఆర్డీవో పుల్లయ్య, జిల్లా మహిళ పొదుపు కోఆర్డినేటర్ విజయభారతి, మండల పరిషత్ అధ్యక్షులు అంబటి నవ కుమార్, తాసిల్దార్ మోహన్ రావు , ఎంపీడీవో క ృష్ణకుమారి, వేముల తిరుమల కుమార్, ఎం పి టి సి తోట వాణి శ్రీనివాస్ రావు, నవ పుల్లయ్య ,పగడాల భాస్కరరావు, చింతపల్లి అస్సాం అహమద్, వెలుగు ఏపీఎం ఉషశ్రీ, అన్ని గ్రామాల వెలుగు సీసీలు వివో ఏలు పాల్గొన్నారు

## మహిళల ఆర్థికాభివ ృద్ధే సమాజ అభివ ృద్ధి



గన్నవరం(ప్రజాపాలన:మహిళలు ఆర్థికంగా అభివ ృద్ధి చెందితే కుటుంబ అభివ ృద్ధి సమాజ అభివ ృద్ధి జరుగుతుంది అని జిల్లా.బి.జె.పి.అధ్యక్షుడు చిగురుపాటి కుమారస్వామి అన్నారు.స్థానిక సుబ్బారావు నగరం బి.కే.అర్.సేవ సంఘం కార్యాలయంలో జనశిక్షణ సంస్థాన్ మరియు బి.కె.అర్. సేవాసంఘం సంయుక్తం ఆద్వర్యంలో ఎస్ సి. మహిళలకు టైలరింగ్ నందు 100 రోజుల ఉచిత శిక్షణను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు టైలరింగ్ నందు నైపుణ్యాలను పెంచుకుని గార్మంట్మేకింగ్,ఫ్యాషన్ డిజైన్ వంటి రంగాల్లో నైపుణ్యం పెంచుకునిపారిశ్రామికవేత్తలుగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలోసంఘం చైర్మన్ కానూరి శేషు మాధవి, ట్రైనర్ గోవాడ అనార్కలి,గోవాడ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు

# చిన్ని

## 11ఏళ్ల పిల్లాడు స్ఫూర్తి పాఠాలు చెబుతున్నాడు!



చక్కగా డ్రెస్ వేసుకుంటాడు. వైర్‌లెస్ మైక్రోఫోన్ ధరిస్తాడు. చేతుల్ని సందర్భానుసారంగా కదిలిస్తూ, పూర్తి ఆత్మవిశ్వాసంతో, ఏమాత్రం తొణకకుండా తనకంటే పెద్దవారైన విద్యార్థుల ముందు ఉపన్యాసమిస్తాడు. అతడి పేరు హమ్మద్ సఫి... పాకిస్థాన్‌లో ఇంటర్నెట్ స్టార్.. ఇన్‌స్పిరేషన్ స్పీచెస్ ఇవ్వడంలో దిట్ట.. అతడి ప్రసంగాలు వినడానికి విద్యార్థులు, యువకులు తెగ ఆసక్తి చూపుతారు.... ఇంతకీ అతడి వయసెంతనుకుంటున్నారు... కేవలం పదకొండేళ్లే. ఇటు స్కూల్లో చదువుకుంటూనే, అటు యూఎస్‌ఈసీఎస్‌లో జరిగే ఇంగ్లీష్ క్లాసులకూ హాజరవుతున్నాడు. పిట్టకొంచెం కూత ఘనం అంటే ఇదే కాబోలూ....

హమ్మద్‌కు సొంత యూట్యూబ్ చానెల్ కూడా ఉంది. దానికి లక్షా 15వేల మంది సబ్‌స్క్రైబర్లూ ఉన్నారు. కొన్ని వీడియోలను పదిలక్షలకు పైగా జనం చూశారంటే అర్థం చేసుకోవచ్చు మనోడు ఎంత పాపులరో...హమ్మద్... పాకిస్థాన్ యూనివర్సిటీలలో చదువుకుంటున్న వందలాది విద్యార్థులకు ఆంగ్ల పదాలు ఎలా పలకాలో నేర్పిస్తున్నాడు. అందుకోసం అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా ప్రసంగాలు యూట్యూబ్‌లో చూడమని వారికి సలహా కూడా ఇస్తున్నాడండోయ్. అన్నట్లు మనోడికి సొంత యూట్యూబ్ చానెల్ కూడా ఉంది. దానికి లక్షా 15వేల మంది సబ్‌స్క్రైబర్లూ ఉన్నారు. కొన్ని వీడియోలను పదిలక్షలకు పైగా జనం చూశారంటే అర్థం చేసుకోవచ్చు మనోడు ఎంత పాపులరో... "ప్రతి సెకన్ ఒక ఛాలెంజ్', ఓటమి విజయానికి తొలిమెట్టు" అని హమ్మద్ పదే పదే చెబుతాడు. అతడు పాకిస్థాన్‌ను పాజిటివ్‌గా చూపే ప్రయత్నం చేస్తున్నాడు. పాక్ ప్రసిద్ధ కవి, 1940లో పాకిస్థాన్‌ను ప్రత్యేక దేశంగా చేయాలనే ఉద్యమానికి స్ఫూర్తిగా నిలిచిన అల్లామా(మహమ్మద్ ఇక్బాల్) ఇక్బాల్ గురించి చర్చిస్తూ "ఒకవేళ ఆయన గనుక లేకపోయింటే మనం నేటికీ ఆంగ్లేయుడి ఇంట్లో టాయిలెట్లు కడిగేవాళ్లం." అని చెబుతూ హమ్మద్ ప్రజలలో జాతీయభావాన్ని పెంచుతున్నాడు.

22ఏళ్ల బిలాల్‌ఖాన్ అనే పొలిటికల్ సైన్స్ స్టూడెంట్ హమ్మద్‌ను చూసి తానెంత స్ఫూర్తి పొందాడో చెబుతాడు. "కొన్ని నెలల కింద నాకు ఈ జీవితం అంటేనే విరక్తి కలిగింది. ఆత్మహత్య చేసుకోవాలనుకున్నాను. అందుకు కారణం ఉద్యోగం దొరకకపోవడం. జీవితంలో ఒక్క విజయం కూడా సాధించకపోవడం" అని బిలాల్ చెబుతాడు. హమ్మద్ వీడియో ఒకటి చూశాకా "11ఏళ్ల పిల్లవాడు ఏదైనా చేయగలిగినప్పుడు నేను ఎందుకు చేయలేను? అని నన్ను నేను ప్రశ్నించుకున్నాను. ఆ తర్వాత నా ఆలోచన విధానం మారింది" అంటాడు బిలాల్.

ఆన్‌లైన్‌లో ప్రశంసల జల్లు

మనోడికి ఆన్‌లైన్ ఫాలోవర్స్ చాలామందే ఉన్నారు. "ప్రజలు అతణ్ణి ఇష్టపడుతున్నారు. ఎందుకంటే అతడు గొప్పగా మాట్లాడుతున్నాడు, ప్రతి చోటా ఎక్కువ మంది ఆదరణ పొందుతున్నాడు. తన వయస్సుకు మించిన మానసిక పరిణతితో, ప్రతిభతో ఎక్కువ మందిని ఆకట్టుకుంటున్నాడు" అని హమ్మద్‌కు ఇంగ్లీష్ పాఠాలు చెప్పిన సమీయుల్లాహూ వఖిల్ గర్వంగా చెబుతున్నారు.

చిన్న టీచర్..యూఎస్‌ఈసీఎస్ అధ్యాపకులు హమ్మద్‌ను ఒక లిటిల్ టీచర్‌గా చూస్తున్నారు. పిల్లాడిగా ఉన్న అతడు ఏదో ఒక రోజు గొప్పవాడవుతాడని, గొప్ప పనులు చేస్తాడని వారంతా భావిస్తున్నారు. యూఎస్‌ఈసీఎస్ డైరెక్టర్ అమీర్ సోహైల్ మాట్లాడుతూ "తనలో ఉన్న ప్రతిభను హమ్మద్ తెలుసుకున్నాడు.

ఈ యూనివర్సిటీలో ఎక్కువ సంఖ్యలో పేద విద్యార్థులు చదువుకుంటున్నారు. వారిని చైతన్యపరచడం, వాళ్లపై వాళ్లకు నమ్మకం కల్పించడంతో పాటు వాళ్లు ఆ అడ్డంకులను అధిగమించేలా చూడడం హమ్మద్ జాబ్" అని చెబుతారు సోహైల్.

# ఇక్కడ చీరకొంగే ముడుపు!

**సృష్టికి మూలం శక్తి. ఆ శక్తిని ఎవరు ఆరాధించినా స్త్రీ మూర్తిగానే కొలుస్తారు. జగదాంబగా పేరుపొందిన ఆదిపరాశక్తి వివిధ నామాలతో పూజలందుకుంటోంది. వాటిలో చాముండి, చాముండేశ్వరి, చౌడేశ్వరి పేర్లు ప్రసిద్ధి చెందినవి. పార్వతీదేవి చౌడేశ్వరిగా పూజలందుకుంటున్న క్షేత్రం నందవరం. ఈ క్షేత్రంలో కొలువుదీరిన చౌడేశ్వరి మాత దర్శనం ఐశ్వర్య కారకంగా భావిస్తారు భక్తులు.**

**మనసులోని పిరికితనాన్ని పోగొట్టి ధైర్యసాహసాలిచ్చే వీర చౌడేశ్వరీదేవిగా ఇక్కడ విశాలాక్షిని ఆరాధిస్తారు. తనను కొలిచే భక్తుల కోసం కదిలి వచ్చిన అమ్మవారు ఇక్కడ సువర్ణ మూర్తిగా స్వయంభువుగా వెలిసిందని స్థలపురాణం తెలియజేస్తోంది. ఆ ఆలయమే కర్నూలు జిల్లాలోని నందవరంలో ఉన్న చౌడేశ్వరీ క్షేత్రం. సాక్షాత్తూ ఆ అమ్మలగన్న అమ్మే ఇక్కడ చౌడేశ్వరిగా భక్తుల పాలిట కొంగుబంగారంగా విరాజిల్లుతోంది.**







### ఇదీ కథ

పూర్వం చంద్రవంశానికి చెందిన నంద భూపాలుడు ఈ ప్రాంతాన్ని పరిపాలిస్తూ ఉండేవాడు. ఆయన పాలనలో ప్రజలు సుఖ సంతోషాలతో జీవించేవాళ్లు. నంద భూపాలుడు దత్తాత్రేయుడి ఉపాసకుడు. ఆయన భక్తికి మెచ్చిన దత్తాత్రేయుడు రోజూ కాశీ వెళ్లి గంగా స్నానం చేయాలనే రాజు కోర్కెను మన్నించి పావుకోళ్లను ప్రసాదిస్తాడు. అయితే ఆ విషయం ఎవరికీ చెప్పకుండా వాటిని ధరించి మనోవేగంతో కాశీచేరి గంగా స్నానం చేసి విశ్వనాథుడినీ, విశాలాక్షినీ దర్శించుకుని తిరిగి తెల్లవారేసరికి తన రాజ్యం చేరుకునేవాడు. ఇలా కొంతకాలం గడిచాక, నంద భూపాలుడి భార్య శశిరేఖ తన భర్త రోజూ వేకువనే ఎక్కడికో వెళ్లి వస్తుండటం గమనించి భర్తను అడుగుతుంది. తప్పనిసరి పరిస్థితుల్లో శశిరేఖకు విషయం చెబుతాడు రాజు. ఆవిడ తనని కూడా కాశీ తీసుకువెళ్లమని కోరుతుంది. రాణి మాటను కాదనలేని నందభూపాలుడు ఆమెతో కలిసి కాశీ చేరుకుంటాడు. తిరిగి వచ్చే సమయానికి పావుకోళ్లు పనిచేయవు. తన రాజ్యానికి సత్వరం చేరుకోకపోతే రాజ్యం అల్లకల్లోలమవుతుందనే భయంతో సమీపంలోని ఆలయం దగ్గరున్న బ్రాహ్మణుల దగ్గరకు వెళ్లి జరిగింది చెప్పి సాయమడుగుతాడు. వాళ్లు తమ తపోశక్తితో రాజుకు తిరిగి వెళ్లే మార్గాన్ని చూపిస్తారు. ప్రత్యుపకారంగా వారికే సహాయం కావల్సి వచ్చినా తప్పక చేస్తాననీ, నిస్సంకోచంగా ఏదైనా అడగవచ్చనీ చెబుతాడు. అందుకు ఆ బ్రాహ్మణులు అవసరమైనప్పుడు అడుగుతామని అంటారు. కొంతకాలం తర్వాత కాశీ చుట్టుపక్కల ప్రాంతాల్లో కరవు రాగా, నందభూపాలుడిని సహాయం అడిగేందుకు కొందరు బ్రాహ్మణులు నందవరం బయలుదేరుతారు. రాజ్యానికి చేరుకున్న వారు రాజుకి తామెందుకు వచ్చారో తెలియజేస్తారు. అప్పుడు రాజు తానిచ్చిన వాగ్దానానికి రుజువేంటని అడుగుతాడు. అందుకా బ్రాహ్మణులు విశాలాక్షి అమ్మవారే అందుకు సాక్ష్యమనీ, ఆమెచేతే ఆ విషయాన్ని రుజువు చేస్తామనీ చెబుతారు. బ్రాహ్మణులు కాశీ చేరుకుని విశాలాక్షిని నందవరం రమ్మని వేడగా 'నేను మీతో వస్తాను కానీ ఒక్క షరతు. గమ్యం చేరేవరకూ ఎవ్వరూ వెనక్కి తిరిగి చూడకూడదు' అని చెబుతుంది. అలా కొంత దూరం వెళ్లేసరికి వెనక నుంచి ఎలాంటి అలికిడీ వినిపించకపోవడంతో అనుమానం వచ్చిన ఒక బ్రాహ్మణుడు వెనక్కి తిరుగుతాడు. దీంతో అమ్మవారు అక్కడే శిలా రూపంలోకి మారిపోతుంది. విషయం తెలుసుకున్న రాజు అక్కడికి చేరుకుని, అమ్మవారికి ఆలయాన్ని నిర్మించాడనే కథ ప్రచారంలో ఉంది.

### వరాలిచ్చే కలిచెట్టు

అమ్మవారి ఆలయ పరిధిలోని కలిచెట్టుకు విశేష ప్రాముఖ్యం ఉంది. సంతానం ప్రసాదించే చెట్టుగా ఈ చెట్టును పూజిస్తారు భక్తులు. సంతానం లేనివారు చీర కొంగును చించి చెట్టుకొమ్మకు కడితే సంతానం కలుగుతుందని వీరి విశ్వాసం. చౌడేశ్వరి అమ్మవారు కాశీ నుంచి నందవరం వచ్చినప్పుడు ఈ చెట్టు విశాలాక్షి చీర కొంగుకు తగులుకుని వచ్చిందని చెబుతారు. చౌడేశ్వరిని అర్చించిన తర్వాత ఈ వ ృక్షాన్ని కూడా తప్పక అర్చించడం అనేది పూర్వం నుంచీ వస్తున్న ఆనవాయితీ. ఆలయంలో నిత్యం అన్నదానం జరుగుతుంది. ఇక్కడ దత్తుడు ఇచ్చిన పాదుకలు ఇప్పటికీ దర్శనమిస్తాయి. రోజూ చౌడేశ్వరీదేవికి కుంకుమార్చనలు జరుగుతాయి. ఆషాఢ బహుళ అమావాస్య రోజున అమ్మవారి జన్మదిన వేడుకలను వైభవోపేతంగా నిర్వహిస్తారు. దసరా నవరాత్రి ఉత్సవాలతోపాటు ఉగాది వేడుకలను కూడా ఇక్కడ పెద్ద ఎత్తున జరుపుతారు.

### ఇలా చేరుకోవచ్చు...

కర్నూలు పట్టణానికి సుమారు డెబ్భై రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న చౌడేశ్వరి ఆలయాన్ని చేరుకోవడానికి రైలు, రోడ్డు మార్గాలు అందుబాటులో ఉన్నాయి. బనగానపల్లి, నంద్యాల వెళ్లే బస్సులో ప్రయాణించి అమ్మవారిని దర్శించుకోవచ్చు. రైలు మార్గంలో అయితే బనగానపల్లి, నంద్యాల, పాణ్యం రైల్వే స్టేషన్లలో దిగి, అక్కడి నుంచి రోడ్డుమార్గంలో క్షేత్రానికి వెళ్లొచ్చు.

# యాంటీబయోటిక్ నిరోధకత





**యాం**టీబయోటిక్స్.. వైద్య పరిశోధనా రంగం మనకిచ్చిన గొప్ప వజ్రాయుధాలు! చిన్నా చితకా ఇన్‌ఫెక్షన్లు సైతం పుటుక్కున ప్రాణాలను హరించివేస్తున్న దుస్థితి నుంచి మానవాళిని బయటపడేసిన అద్భుత వరాలు!! అయితే ఇంతటి ఆయుధాలూ ఇప్పుడు జావగారిపోతున్నాయి. బ్యాక్టీరియా పని పట్టటం 'మా వల్ల కావటం లేదు' అని చేతులెత్తేస్తున్నాయి. ఇది పూర్తిగా మన స్వయంక ృతాపరాధమే. అవసరం లేకపోయినా యాంటీబయోటిక్స్‌ను ప్రయోగిస్తుండటం.. సరైన మోతాదులో వేసుకోకపోవటం.. తగినన్ని రోజులు వాడకపోవటం వంటి తప్పుల ఫలితమే. దీంతో మందులను తట్టుకొని నిలబడే సామర్థ్యాన్ని బ్యాక్టీరియా రోజురోజుకీ పెంచుకుంటూ వస్తోంది. ఒకప్పుడు తేలికగా లొంగిపోయే జబ్బులు ఇప్పుడు మొండికేయటమే కాదు.. కొత్తరకం మొండి ఇన్‌ఫెక్షన్లు సైతం పుట్టుకొస్తున్నాయి. ఇలా ఒకవైపు పాత యాంటీబయోటిక్స్ సమర్థంగా పనిచేకపోవటం.. మరోవైపు కొత్త యాంటీబయోటిక్స్ అంతగా బయటకు రావకపోవటం సమస్యను మరింత జటిలం చేస్తున్నాయి. ఇప్పటికైనా కళ్లు తెరవకపోతే మనం స ృష్టించుకున్న వజ్రాయుధాలు మన కళ్ల ముందే నిర్వీర్యం కావటం ఖాయం. సూక్ష్మక్రిములు సర్వాంతర్యాములు. బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్- ఇలా ఇవి ఏ రూపంలోనైనా ఉండొచ్చు. గాలిలో, నీటిలో, ఆహార పదార్థాల్లో- ఇలా ఎక్కడైనా ఉండొచ్చు. వీటితో మనం నిరంతరం పోరాడుతూనే ఉంటాం. ఈ పోరాటంలో మనం ఎక్కడైనా బలహీనపడ్డామా.. సూక్ష్మక్రిములు విజ ృంభించి రకరకాల జబ్బులను తెచ్చిపెడతాయి. ఒకప్పుడు గాయాల వంటి చిన్న చిన్న సమస్యలు సైతం ప్రాణాలకు ముప్పు తెచ్చిపెట్టేవి. అయితే అలెగ్జాండర్ ఫ్లెమింగ్ 1928లో పెన్సిలిన్‌ను ఆవిష్కరించిన తర్వాత పరిస్థితి ఒక్కసారిగా మారిపోయింది. ఇన్‌ఫెక్షన్లకు కారణమయ్యే బ్యాక్టీరియాను సంహరించి.. సమస్యను సమూలంగా నయం చేసే ఈ అద్భుత ఔషధంతోనే మన యాంటీబయోటిక్ ప్రస్థానం మొదలైంది. అందుకే వైద్యరంగంలో ఇదొక కీలక మైలురాయిగా నిలిచింది. అనంతరం టైట్రాసైక్రిన్లు, కెఫలోస్పోరిన్లు, క్వినలోన్లు, మేక్రోలైడ్స్, అమైనోగ్లైకోసైడ్ల వంటి ఎన్నో యాంటీబయోటిక్స్ పుట్టుకొచ్చాయి. ఇలా కొత్త కొత్త యాంటీబయోటిక్స్‌ను కనిపెట్టటంలో 1950-1970 కాలాన్ని స్వర్ణయుగంగా చెప్పుకోవచ్చు. అప్పటిలా ఇప్పుడు కొత్త యాంటీబయోటిక్స్ రావటం లేదు. పైగా పాత మందులను తట్టుకునే సామర్థ్యాన్ని బ్యాక్టీరియా సంతరించుకుంటోంది (యాంటీబయోటిక్ రెసిస్టెన్స్). ఇదే ఇప్పుడు ప్రపంచానికి పెద్ద ముప్పుగా పరిణమిస్తోంది. యాంటీబయోటిక్స్ పూర్తిగా చేతులెత్తేస్తే మళ్లీ మనం యాంటీబయోటిక్స్ లేని కాలానికి వెళ్లిపోవటం తప్ప మార్గం లేదు. కాబట్టి మందుల నిరోధకతకు దారితీస్తున్న అంశాలపై అవగాహన ఏర్పరచుకొని.. ప్రజలు, వైద్యులు, ప్రభుత్వాలు తగు జాగ్రత్తలు తీసుకోవటం తక్షణ కర్తవ్యం.

### ఏంటీ యాంటీబయోటిక్ నిరోధకత?

స్థూలంగా చెప్పాలంటే యాంటీబయోటిక్ మందులు సమర్థంగా పనిచేయకపోవటం. దీనికి కారణం మందుల్లో ఔషధ గుణాలు తగ్గిపోవటం కాదు. బ్యాక్టీరియా ఈ మందుల ప్రభావాన్ని తట్టుకుని, నిలబడే సామర్థ్యాన్ని సంతరించుకుంటుండటం. దీంతో ఒకప్పుడు తేలికగా ఇన్‌ఫెక్షన్లను తగ్గించిన మందులే ఇప్పుడు దేనికీ కొరగాకుండా పోతున్నాయి. ఇది ఇంతటితోనే ఆగటం లేదు. మరింత ప్రమాదకరమైన ఇన్‌ఫెక్షన్లకూ దారితీస్తోంది. ఇలాంటి మొండి సమస్యలకు మరింత శక్తిమంతమైన యాంటీబయోటిక్స్ వాడాల్సి వస్తుంది. ఖర్చు కూడా పెరుగుతుంది. ఇదే ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా పెద్ద సమస్యగా పరిణమిస్తోంది. యాంటీబయోటిక్ మందులకు లొంగని సూక్ష్మక్రిములతో తలెత్తే జబ్బులతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది మరణిస్తున్నారు. మరెందరో తీవ్ర వైకల్యం బారినపడి ఎన్నెన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. మానవాళికి పెనుముప్పుగా పరిణమిస్తున్న 12 రకాల మొండి బ్యాక్టీరియాల జాబితాను ప్రపంచ ఆరోగ్యసంస్థ ఇటీవల ప్రకటించింది. మందులకు లొంగని 'గ్రామ్ నెగిటివ్' బ్యాక్టీరియా గురించి ఆ నివేదికలో హెచ్చరించింది. వీటినే సూపర్‌బగ్స్ అనీ పిలుస్తున్నారు. సూడోమొనాస్, ఎరూజినోసా, ఎసినెటోబ్యాక్టర్, ఎంటరోబ్యాక్టీరియేస్ (ఈ కొలై, క్లెబ్సియెల్లా, సెర్రాటియా, ప్రోబియస్) మొదలైన సూక్ష్మక్రిములన్నీ మహా మొండి ఘటాలుగా తయారవుతున్నాయి. ప్రాణాంతకమైన నోసోకోమియల్ న్యుమోనియా, సెప్టిసీమియా వంటి వ్యాధులకు దారితీస్తున్నాయి. యాంటీబయోటిక్ నిరోధకత మనలాంటి ఆసియా దేశాల్లోనూ, మధ్యధరా ప్రాంత దేశాల్లోనూ మరింత ఎక్కువగా కనబడుతోంది కూడా. ఇది సమీప భవిష్యత్‌లో కాదు, ప్రస్తుత కాలంలోనే ప్రపంచంలోని అన్ని దేశాల్లోనూ అన్ని వయసుల వారికీ పెనుముప్పుగా పరిణమించిందని ప్రపంచ ఆరోగ్యసంస్థ కూడా హెచ్చరించింది. మొండి బ్యాక్టీరియాతో తలెత్తే సెప్సిస్ మూలంగా మనదేశంలో ఏటా 58వేల మంది నవజాత శిశువులు మ ృత్యువాత పడుతున్నారని 2013లో వెలువడిన ఒక నివేదిక పేర్కొంటుండటం పరిస్థితి తీవ్రతను కళ్లకు కడుతోంది.

### వంట కూడా కీలకమే

మందుల నిరోధకతను నివారించుకోవటంలో ఆహారాన్ని సరైన పద్ధతిలో వండుకోవటం కూడా కీలకమే. వంటకు ఉపయోగించే పదార్థాలను పూర్తిగా శుభ్రం చేసుకోవాలి. పచ్చి కూరగాయలు, మాసం వంటి వాటిని వండిన పదార్థాలతో కలవనీయకూడదు. పదార్థాలను పూర్తిగా ఉడకనివ్వాలి. వంటకాలను తగిన ఉష్ణోగ్రతలోనే భద్రపరచుకోవాలి. పరిశుభ్రమైన నీటినే వంటకు వినియోగించాలి. దీంతో ఇన్‌ఫెక్షన్ల వంటివి దరిజేరకుండా చూసుకోవచ్చు. ఫలితంగా యాంటీబయోటిక్స్ వాడకమే తప్పుతుంది. అలాగే యాంటీబయోటిక్స్ వాడకుండా పెంచిన జంతువుల ఉత్పత్తులను తీసుకోవటం ఇంకా మంచిది.

### నివారణ మన చేతుల్లోనే..

- సమతులాహారం తీసుకోవటం, వ్యాయామం చేయటం, శుభ్రత పాటించటం ఎంతో అవసరం. దీంతో అసలు యాంటీబయోటిక్స్ అవసరం రాకుండానే చూసుకోవచ్చు.
- ఇల్లు, బడి, ఆఫీసు, జిమ్ వంటి చోట్ల తరచుగా చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. వైద్యులు, వైద్య సిబ్బంది కూడా చేతులను పరిశుభ్రంగా కడుక్కోవటం, పగడ్బందీగా క్రిమి నిర్మూలన చర్యలు తీసుకోవటం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి.
- టీకాలను తీసుకోవటంలో అశ్రద్ధ అసలే పనికిరాదు. దీంతో యాంటీబయోటిక్స్ తీసుకోవాల్సిన అవసరం చాలావరకు తప్పుతుంది.
- యాంటీబయోటిక్స్ తప్పనిసరైతేనే వాడుకోవాలి. అదీ డాక్టర్ చెప్పినట్టుగానే తీసుకోవాలి. జబ్బు లక్షణాలు తగ్గినా పూర్తికాలం మందులు వేసుకోవాలి.
- ఒకవేళ ఏవైనా మందులు మిగిలిపోతే దాచుకోవద్దు. తిరిగి ఎప్పుడైనా జబ్బు చేసినపుడు వాటిని తీసుకోవటం మంచిది కాదు. ఎందుకంటే లక్షణాలు ఒకేలా కనిపించినా ఆ యాంటిబయోటిక్ పనికిరాకపోవచ్చు.

లి డాక్టర్ రాసిచ్చిన మందులను వేరేవాళ్లకు వేయటం తగదు. ఇది దుర్వినియోగానికి, ఔషధ నిరోధకతకు దారితీసే ప్రమాదముంది.

లి అవసరమైనప్పుడే.. అదీ సరైన మోతాదులోనే యాంటీబయోటిక్స్ తీసుకోవాలనే విషయాన్ని కుటుంబసభ్యులకు, స్నేహితులకు అర్థమయ్యేలా చెప్పాలి.

- యాంటీబయోటిక్స్ మందులు రాయాలని డాక్టర్‌పై ఒత్తిడి తేవద్దు. ఫ్లూ, జలుబు వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్లకు యాంటీబయోటిక్స్ పనిచేయవు.

### అనవసరంగా.. అరకొరగా.. రెండూ ప్రమాదాలే

ఒకరకంగా బ్యాక్టీరియాను మన సహచరులనే అనుకోవచ్చు. ఇవి మనం పుట్టినప్పట్నుంచే మనతో పాటే సహజీవనం చేస్తూ వస్తున్నాయి. మన పేగుల్లో, చర్మం మీద, ముక్కులో, నోట్లో.. ఇలా చాలా చోట్ల బోలెడంత బ్యాక్టీరియా ఉంటుంది. అలాగని బ్యాక్టీరియా అంతా చెడ్డదేమీ కాదు. వీటిల్లో చాలారకాలు మనకేమీ హాని చేయవు. పైగా ఎంతో మేలు చేస్తాయి. హానికారక బ్యాక్టీరియా నుంచీ కాపాడుతుంటాయి. మన రోగనిరోధక వ్యవస్థ సరిగా పనిచేసేలా శిక్షణ ఇస్తుంటాయి కూడా. ఇవి లక్షలాది సంవత్సరాలుగా ఎన్నెన్నో ఆటుపోట్లను తట్టుకుంటూ మనతో కలిసి మనుగడ సాగిస్తుండటం వల్ల మనం వేసుకునే మందులను తట్టుకునే శక్తి కూడా వీటికి కొంతవరకు సహజంగానే అబ్బుతుంటుంది. అయితే యాంటీబయోటిక్స్‌ను అనవసరంగా వాడటం.. వాడాల్సిన మోతాదులో వాడుకోకపోవటం వంటివి మందుల నిరోధకతకు మరింత ఆజ్యం పోస్తున్నాయి. ఇన్‌ఫెక్షన్ల చికిత్సలో సమస్యను సరిగా నిర్ధరించటం, సరైన మోతాదులో సరైన మందులు ఇవ్వటం చాలా కీలకం. అలాగే వైద్యులు సూచించినట్టుగా ఎన్నిరోజులు వాడాలో అన్ని రోజులు వాడుకోవటం ముఖ్యం. యాంటీబయోటిక్ మందులు బ్యాక్టీరియాతో తలెత్తే ఇన్‌ఫెక్షన్లకే పనిచేస్తాయి. వైరస్, ఫంగస్ వంటి వాటితో వచ్చే జబ్బుల్లో అసలే పనిచేయవు. కానీ మనలో చాలామంది వైరస్‌ల మూలంగా తలెత్తే జలుబు, కొన్నిరకాల గొంతునొప్పులు, ఫ్లూ వంటి వ్యాధులకూ యాంటీబయోటిక్స్ వేసుకుంటూ ఉంటారు. డాక్టర్ల సిఫారసు లేకుండా సొంతంగా మందుల షాపుల్లో కొనుక్కొనో, అర్హత లేని నాటు వైద్యుల దగ్గర రాయించుకునో యాంటీబయోటిక్స్ వాడుతుంటారు. ఇలా అనవసరంగా మందులు వాడుకోవటం ప్రమాదకరం. దీంతో మందుల ప్రభావం నుంచి తప్పించుకునే తీరుతెన్నులను బ్యాక్టీరియా నేర్చుకుంటుంది. క్రమంగా మొండి బ్యాక్టీరియాగా తయారవుతోంది. ఫలితంగా మనకు నిజంగా అవసరమైనప్పుడు యాంటీబయోటిక్స్ వేసుకున్నా ప్రభావం కనబడకుండా పోతోంది. కొందరు లక్షణాలు కాస్త తగ్గుముఖం పట్టగానే మందులు ఆపేస్తుంటారు. మరికొందరు యాంటీబయోటిక్స్ మానేసి నాటు మందులు, పసర్ల వంటివీ తీసుకుంటుంటారు. ఇదీ మందుల నిరోధకతకు కారణమవుతోంది. దీంతో సమస్య తిరగబెట్టినపుడు లేదూ మరెప్పుడైనా అదే సమస్య వచ్చినపుడు మందులు ఇచ్చినా పనిచేయటం లేదు. ఇది కేవలం వారికే కాదు, చుట్టుపక్కల వారికీ హాని తెచ్చిపెడుతుంది.

లి కొన్నిసార్లు వ్యాధి కారక సూక్ష్మక్రిముల నిర్ధరణకు చీము వంటి వాటిని ప్రయోగశాలలో పంపించి పరీక్షించాల్సి ఉంటుంది. ఇందుకు కొంత సమయం పడుతుంది. పరీక్ష ఫలితాలు వచ్చేలోపు వైద్యులు తమ అనుభవాన్ని ఉపయోగించి తగిన యాంటీబయోటిక్‌లను ప్రారంభిస్తారు. ఫలితాలు వచ్చాక ఆయా బ్యాక్టీరియాకు అనుగుణంగా మందులు ఇస్తారు. అయితే కొందరు చీకట్లో బాణం వేసినట్టుగా రకరకాల క్రిములను చంపే రకం యాంటీబయోటిక్ మందులను ముందే ఇచ్చేస్తుంటారు. వీటితో అప్పటికి ఇన్‌ఫెక్షన్ తగ్గుతుండొచ్చు గానీ మందుల నిరోధకత పెరిగే ప్రమాదం లేకపోలేదు.

- మందుల నాణ్యత సరిగా లేకపోయినా బ్యాక్టీరియా నశించకుండా అలాగే ఉండిపోతుంది. ఇది కూడా మందుల నిరోధకతకు దారితీస్తుంది. మాసం పరిశ్రమల్లో, జంతువుల చికిత్సలో యాంటీబయోటిక్స్‌ను విపరీతంగా వాడటం.. మందుల తయారీ కంపెనీల నుంచి వెలువడే వ్యర్థజలాల మూలంగానూ దీని ముప్పు పెరుగుతోంది.
- కొందరు యాంటీబయోటిక్స్ వేసుకుంటున్నా జబ్బు తగ్గటం లేదు, మందులు మార్చమంటూ వైద్యులపై ఒత్తిడి తెస్తుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. మందులు వేసుకుంటున్నా అన్నిసార్లూ వెంటనే గుణం కనబడాలనేమీ లేదు. ముందూ వెనకా చూడకుండా యాంటీబయోటిక్స్ మార్చేస్తూ ఉంటే వాటి సామర్థ్యం తగ్గిపోతుందని గుర్తించాలి.

## అధికారుల్లో చలనం సిసి రోడ్డుకు ఏర్పాటు




త్రిపురాంతకం:డిసెంబరు4(ప్రజాపాలన)త్రిపురాంతకం మండలంలోని టి. చెర్లోపల్లి గ్రామానికి సంబందించిన సమస్యలను సోమవారం ప్రజాపాలన పత్రిక లో ప్రచురించటంలో మంగళవారం ఆ గ్రామం లో సి.సి రోడ్లను వేయటానికి అధికారులు, ప్రజాప్రతినిధులు మట్టి రోడ్లను సదును చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ప్రజాపాలన పత్రిక లో వచ్చిన వార్తకు అధికారులలో చలనం రావడం తో ఆ గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లతో పాటు డ్రైనేజీ సమస్య కూడా లేకుండా చూడలని గ్రామస్తులు కోరుతున్నారు. మొత్తానికి ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించటంతో ప్రజాపాలన పత్రిక కు కృతజ్ఞతలు తెలిపారు.

## ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తికి తీవ్రగాయాలు

ప్రజాపాలన న్యూస్ కురిచేడు 04.12.2018:కురిచేడు మండంలోని వెంగాయపాలెం గ్రామానికి చెందిన వూట్ల కోటయ్య తన పనుల పూర్తి చేసుకునేందుకు కురిచేడుకు తన ద్వి చక్ర వాహనం పై వస్తుండగా వాహనం అదుపు తప్పి పడిపోయాడు. స్థానికులు హుటాహుటిన స్పందించి క్షతగాత్రున్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా ప్రధమ చికిత్స నిర్వహించి ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం తరలించారు.

## కోడూరు మండలం చింతకోళ్ల గ్రామంలో స్వైన్ ఫ్లూ వ్యాధి కలకలం

ప్రజాపాలన:కోడూరు-డిసెంబర్ 4 కోడూరు మండలం రామకృష్ణాపురం పంచాయతీ చింత గ్రామంలో స్వైన్ ఫ్లూ కలకలం పేరే మరియమ్మ 35 అనారోగ్యంతో అక్టోబర్ 30న అవనిగడ్డ ప్రభుత్వాసుపత్రిలో చేరగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది అక్కడ చికిత్స పొందుతూ డిసెంబర్ 1న పేరే మరియు వ్యాధితో మరణించినట్లు కుటుంబీకులు చెబుతున్నారు అలాగే అదే గ్రామంలో పి నాంచారయ్య 40 సంవత్సరాలు అనారోగ్యంతో గుంటూరు ప్రభుత్వాసుపత్రిలో చేరాడు పరిస్థితి సీరియస్ గా ఉండటంతో కుటుంబీకులు విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకుంటున్నారు అతని ఆరోగ్య శ్రీ కార్డు లేకపోవడంతో ఇప్పుడు రెండు లక్షలు ఖర్చుయిందని పేషెంట్ ఐసీయూ లో ఉన్నాడని కుటుంబీకులు చెబుతున్నారు దీనిపై మందు పాకల పీహెచ్ సి ఇంచార్జ్ పుష్పలత గారిని వివరణ కోరగా నాంచార్ అయినా అతని ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నాడని స్వైన్ ఫ్లూ కాదని అని తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ సభ్యత్వ క్యాంపెయిన్‌కి ప్రజల నుండి అనుహ్యా స్పందన



తొర్రగుంటపాలెం-04డిశంబర్ 18(ప్రజాపాలన): జగ్గయ్యపేట మండలం చిల్లకల్లు గ్రామ పంచాయతీ పరిధిలో గల తొర్రగుంటపాలెంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదును మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా.వెంకట నర్సింహారావు ప్రారంభించారు.అదికార తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు చేస్తున్న పలు అభివృద్ధి పనులకు నచ్చి ప్రజలందరు తెలుగుదేశం వైపు అబిమానంతో పార్టీ సభ్యత్వాని తీసుకుంటున్నారని,పార్టీ సభ్యత్వం కోసం యం.యల్.ఏ శ్రీరాం.రాజగోపాల్(తాతయ్య) ఆఫీసులో గాని,లేక తెదేపా కార్యాలయంలో సభ్యత్వం నమోదు చేసుకుని తెలుగుదేశం పార్టీ సభ్యునిగా చేరవచ్చని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పాల్గోన్నారు.

# బహుజనుల కార్తీక వనసమారాధన





నందిగామ4డిసెంబర్.ప్రజాపాలన: అంబేద్కర్ మరియు దళిత బహుజన సంఘాల వారి ఆధ్వర్యంలో మంగళవారం నందిగామ ము నేటితీరాన కార్తికవనస మారాధన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిధులుగా స్థానిక ఎమ్మెల్యే తంగిరాల.సౌమ్య,వై సిపి నాయకులు మొండితోకఅరుణ్ కుమార్,జిడిఎంఎం క ళాశాల చైర్మన్ ప్రసాదరావు, బీఎస్పీ రాష్ట్ర నాయకులు పుష్పరాజు, వేల్పుల.రవికుమార్, తదితరనాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొండితోక అరుణ్ మాట్లాడుతూ బహుజనులు అందరూ ఏక మవ్వాలనిచూచించారు.పుష్పరాజు మాట్లాడుతూ రాజ్యాధికారం సాధిస్తే నే బహుజనులు అభివృద్ధి సాధ్యమౌతుందన్నారు. వేల్పుల.రవికుమార్ మాట్లాడుతూ అగ్రవర్ణాల వారు బహుజనులకు రిజర్వేషన్స్ తీసివే యాలనే కుయుక్తులు పన్నుతు న్నారన్నారు.సమాజంలో బహుజనులు అభివృద్ధి పూర్తిగా జరిగి వివక్షత చూపనినాడు మేమే స్వచ్ఛంధంగారిజర్వేషన్స్,వదలి వేస్తామన్నారు. కొమ్ము.విజయరాజు మాట్లాడుతూ ఇలాంటి వేదికలు,సమావేశాలు మనలో ఐక్యత,బలాన్ని చేకూర్చుతాయన్నారు. ప్రతి సంవత్సరం ఇలానే కొనసాగాలని దళిత ప్రజలుఆశిస్తున్నారన్నారు.ఇటువంటి కార్య క్రమాలు మనోవికాసాన్ని మరియు సమాజంలో వివక్ష నుంచి బయటపడడానికి మనోధైర్యాన్ని తోడ్పాటును అందచేస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి పూర్తిబాధ్యతకన్నెగంటి. సజ్జనరావు, సురేష్,విశ్వేశ్వరరావుతదితరులుతీసుకొని నిర్వహించారు.ఈకార్యక్రమంలోపెసరమెల్లి.శేఖరరావు,కె.జడ్.ఎస్.కుమార్,వేల్పుల.పరమేశ్వరరావు,అందుగుల.రత్నరాజు తదితర బహుజన ప్రజలు,నాయకులు పాల్గొన్నారు.

### ఎస్సీ కార్పొరేషన్ ఆఫీసు చుట్టూ తిరుగుతూ

# సమయం వృథా చేసుకోవద్దు: ఈడి కృష్ణవేణి



ఒంగోలు : ప్రజాపాలన : ఎస్సీ కార్పొరేషన్ లోన్లు కొరకు అప్లై చేసిన, అర్హులైన అభ్యర్థులు, మంజూరైన లబ్ధిదారులు ఆఫీసు చుట్టూ తిరుగుతూ వారి సమయం వృథా చేసుకోవద్దని ప్రకాశం జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణవేణి ఒక ప్రకటనలో తెలియజేశారు. వారికి ఏవైన సమస్యలు ఉన్నట్లయితే ఒక మొబైల్ నంబరు కు ఫోన్ చేసి తెలియజేసినా వారికి పరిష్కారం చూపుతామని ఆమె తెలిపారు. సమస్యలు తెలియజేయడానికి ఫోన్ చేయవలసిన నంబర్ త్వరలో ప్రకటిస్తానని ఆమె తెలిపారు. లబ్ధిదారులు వారి పనులు మానుకుని ఆఫీసు చుట్టూ తిరగడం చూస్తుంటే ఎంతో బాధగా ఉందని ఆమె విచారం వ్యక్తం చేశారు. 2017-18 సంవత్సరానికి ఎస్సీ కార్పొరేషన్ లోన్లు బ్యాంకు లింకేజితో మంజూరైన లబ్ధిదారులు ఈ నెలలో జరగబోయే గ్రౌండింగ్ కు వారి యూనిట్లతో సహ హాజరు కావాలని ఆమె కోరారు. లబ్ధిదారుల అకౌంట్లో లోను సబ్సిడీ మంజూరైనప్పటికీ యూనిట్ చూయించిన వారినే అర్హులుగా ప్రకటిస్తామని, కనుక లోను మంజూరైన ప్రతి ఒక్కరూ యూనిట్ స్థాపించి తద్వారా అభివృద్ధి పథంవైపు నడవాలని ఆమె సూచించారు. గత సంవత్సరం ఎస్సీ కార్పొరేషన్లో జరిగిన విధంగా అవకతవకలు పునరావృతం కావని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు. ప్రజా సంఘాలు వారు, ముఖ్య నేతలు, తదితరులు ఈడీని అన్ని సమయాల్లో కాకుండా సాయంత్రం మూడు గంటల నుండి ఐదు గంటల వరకు కలవాలని ఆమె కోరారు. తద్వారా ఎస్సీ కార్పొరేషన్లో పెండింగ్ లో ఉన్న అన్ని సమస్యలు త్వరితగతిన పరిష్కారం చేయడానికి అవకాశం కలుగుతుందని ఆమె వివరించారు.

## స్పందన మానసిక వికాస కేంద్రంలో దివ్యాంగులకు సంఘ సేవకులు గొంది మాధవయ్య ఝాన్సీ సేవలు గొప్పవి..వల్లభనేని వంశీ



గన్నవరం.ప్రజాపలన: మంగళవారం నాడు గన్నవరం మండలంలోని దావాజిగూడెం లో ఉన్న స్పందన మానసిక వికాస కేంద్రం నకు నిత్యం అండగా ఉంటున్న మాదవయ్య ఝాన్సీ దంపతులను ఎం.ఎల్.ఏ సన్మానం చేశారు.. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ స్పందన దివ్యాంగులు అభివృద్ధికి 60 వేల రూపాయలు విలువ చేసే ఫిజియోథేరిపీ సంబంధించినవి అందించడం చాలా గొప్ప విషయం మని ఇలాంటి మహాను బావులు చాలా తక్కువ మంది ఉంటారని వంశీ ప్రశంసించారుమాదవయ్య ఝాన్సీ లాంటి దంపతులు ఇక్కడ ఉండటం మన ప్రాంతానికి గర్వకారణంగా ఉందని వారిని అందరూ స్ఫూర్తి గా ఆదర్శంగా తీసుకొవాలని యువతకు వంశీ పిలుపునిచ్చారు.అలాగే స్పందన పాఠశాల సెక్రటరీ సంకాబత్తుల రజిత మాట్లాడుతూ మాదవయ్య,ఝాన్సీ దంపతులు దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపడానికి వారు చెస్తున్న సహకారాలు మారలేనిదని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వి.అమల్దాస్ .వెంకట్,కెఅనూష,దీప్తి,డివిజయలక్ష్మి,బి.ప్రదీప్,బి.కిషోర్ కుమార్,బి.. సౌమ్యరేఖ పాల్గొన్నారు.

# నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశం



చిల్లకల్లు-04డిశంబర్ 18(ప్రజాపాలన):జగ్గయ్య పేట నియోజకవర్గ స్థాయి సమన్వయ సమావేశము స్థానిక శాసనసభ్యులు శ్రీరాం.రాజగోపాల్ (తాతయ్య) అధ్యక్షతన టాటా ట్రస్ట్ (విజయ వాహిని చారిటబుల్ ఫౌండేషన్ ) మరియు సిపియఫ్ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట నియోజకవర్గంలో మూడు మండలాలు వత్సవాయి,జగ్గయ్యపేట,పెనుగంచిప్రోలు మండల స్థాయి అధికారులతో గ్రామాలలో టాటా ట్రస్ట్ ద్వారా జరుగుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు మరియు ప్రభుత్వం ద్వారా జరుగుతున్న వివిధ పథకాల గురించి చర్చించడం జరిగింది.నియోజకవర్గంలోని గ్రామాలలో ఇంకను చేయవలసిన కార్యక్రమాలను గురించి చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కట్టా.నరసింహారావు,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కనపర్తి.వెంకటేశ్వర్లు, తాళ్లూరి.వెంకటేశ్వరరావు,రావూరి.విశ్వనాథం మరియు మూడు మండలాల యం.పి.డి.ఓ,ఈఓ.పిఆర్.డి,యం.ఆర్.ఓలు, హౌసింగ్,పంచాయతీ రాజ్ ఏఈ,ఆర్.డబ్ల్యుయస్, ఏపియం,ఏపిఓ,అగ్రికల్చరల్,సిడిపిఓ,అంగన్వాడీ సూపర్వైజర్ లు డిపార్ట్మెంట్ వారు,గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు మరియు పంచాయితీలో సెక్రటరీలు,ప్రోగ్రాం ఆఫీసర్లు,సత్యనారాయణ,అళ్ళభక్షు,మండల కోఆర్డినేటర్లు బాలసైదాబాబు, నాగరాజు,రాజశేఖర్,రాజేశ్వరరావు పాల్గొన్నారు.